తుమ్మలూరు గ్రామ కార్యదర్శిపై అవినీతి ఆరోపణలు

డీఎల్‌పీఓ విచారణ

విశ్వంభర, మహేశ్వరం : మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి అలివేలు పై గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు చేసిన అవినీతి, అక్రమాల ఆరోపణలపై జిల్లా స్థానిక సంస్థల పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) సాంబిరెడ్డి శుక్రవారం గ్రామంలో విచారణ నిర్వహించారు.ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలించిన డీఎల్‌పీఓ, పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి,వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామ పంచాయతీ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ గ్రామ కార్యదర్శి అలివేలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించకుండా అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం కల్పిస్తున్నారని విమర్శించారు.గ్రామంలో ఉన్న వైకుంఠధామం సూచిక బోర్డుని ఎవరికి సమాచారం ఇవ్వకుండా తొలగించి మరో ప్రాంతంలో ఏర్పాటు చేశారని, ఆ స్థలంలో ప్రైవేట్ వెంచర్‌కు అనుకూలంగావ్యవహరించారనే ఆరోపణలు కూడా గ్రామస్తులు చేశారు. గ్రామ పంచాయతీ వ్యవహారాల్లో కార్యదర్శి భర్త జోక్యం చేసుకుంటున్నారని, అధికారిక వ్యవహారాల్లో ఆయన పెత్తనం సాగుతోందని ఆరోపించారు,ఈ వ్యవహారంపై గ్రామ పాలకవర్గం, గ్రామస్తులు డీపీఓ, డీఎల్‌పీఓ తదితర అధికారులకు ఫిర్యాదు చేయడంతో డీఎల్‌పీఓ సాంబిరెడ్డి గ్రామానికి చేరుకుని సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు.అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ,గ్రామ కార్యదర్శిపై వచ్చిన అన్ని ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి నివేదికను పై అధికారులకు అందజేస్తామని, వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామంలో ఇన్ని ఆరోపణలు ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఎంపీడీఓ స్థాయిలో చర్యలు ఎందుకు తీసుకోలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.,గ్రామ కార్యదర్శిని విధుల నుంచి తొలగించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గ్రామస్తులు హెచ్చరించారు.

గ్రామ కార్యదర్శి అలివేలు వివరణ

తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని గ్రామ కార్యదర్శి అలివేలు స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల విషయంలో సంబంధిత వారికి నోటీసులు జారీ చేశామని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ వారి ఆదేశాల మేరకే విధులు నిర్వహించానని తెలిపారు, తనపై వచ్చిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు.

ఎంపీఓ రవీందర్ స్పందన :

తన దృష్టికి వచ్చిన ప్రతి అక్రమ నిర్మాణంపై గ్రామ కార్యదర్శికి సమాచారం ఇచ్చి నోటీసులు జారీ చేయాలని ఆదేశించినట్లు ఎంపీఓ రవీందర్ తెలిపారు. గ్రామ పాలకవర్గం, గ్రామ కార్యదర్శి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించామని, ఈ వ్యవహారంలో తన వ్యక్తిగత ప్రమేయం లేదని చెప్పారు, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమనగంటి ప్రశాంత్ రెడ్డి, చెన్నరెడ్డి మహేందర్ రెడ్డి, దీనెల్,గోల్కొండ రఘువీర్, రాంచేంద్రరెడ్డి ,రాజమౌని నారాయణ, శ్రీశైలం, దుర్గా ప్రసాద్, గట్టగల్ల శ్రీకాంత్, రమేష్, మల్లేష్,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

విశ్వంభర, ఎల్బీనగర్ : పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం ముందు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత జెండాను ఆవిష్కరించిన సంఘం అధ్యక్షులు , ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ పున్న గణేష్ నేత. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ చేనేత వృత్తిపై ఆధారపడిన వారందరికీ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేనేత కార్మికుల రుణమాఫీ చేసినందుకు, ప్రతి ఒక్క అర్హులైన చేనేత కార్మికులకు 50 సంవత్సరాల నుండి జీవించేవరకు చేనేత బీమా పథకాన్ని వర్తింప చేయడానికి, కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వారసత్వ సంపదను కాపాడుతున్న చేనేత కళాకారులు అందరికీ జాతీయ చేనేత శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు వారానికి రెండు రోజులు చేనేత వస్త్రాలు వాడాలని చేనేత పరిశ్రమను కాపాడాలని చేనేతను ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘము ఉపాధ్యక్షులు కౌకుంట్ల రవితేజ,గుర్రం శ్రవణ్ నేత,తలాటి రమేష్‌నేత,జెల్ల జగన్నాథం నేత,ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ,మహిళా అధ్యక్షురాలు రమాదేవి, చెరుపల్లి ప్రభాకర్, దోర్నాల చంద్రమౌళి, మ్యాకం గోపాల్ ,కైరం కొండ ఉదయ్, తాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష గాజుల పూజ కార్యక్రమం



విశ్వంభర, సరూర్ నగర్ : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణా పురం (ఐ టి డి ఈ ఎస్ కోపరేటివ్ సొసైటీ) కాలనీలో నీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో ఆషాఢ మాస చివరి శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గా మల్లేశ్వర అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ ఉమా రాణి,దేవాలయ మాజీ ఛైర్మెన్ తలాటి రమేష్‌నేత, జగిని రమేష్, పెద్దపూర సైదులు, వెంకటేష్ గుప్త, బొడ్డుపల్లి మహేందర్, విజయ లక్ష్మీ, సంతోష్, నవీన్, పాండు, నాగేష్, సాయి కుమార్, విద్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఆరోగ్య శ్రీ పథకం

- కొమ్ము రాజశేఖర్ మాదిగ

విశ్వంభర, కొత్తపేట : మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఆరోగ్య శ్రీ పథకం ఆచరణలోకి వచ్చింది అని ఎల్బీనగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము రాజశేఖర్ మాదిగ అన్నారు. కొత్తపేట లో కొమ్ము రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాటం ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం తీసుకురావడం జరిగింది అని 2004 ఆగస్టు7 న గుండె జబ్బుల చిన్నారుల సదస్సు జరిగింది.ఆ సదస్సులో ఒక బాలుడు మృతి చెందగా మృతదేహంతో ట్యాంక్ బండ్ పై మందకృష్ణ మాదిగ ఆందోళనతో ప్రభుత్వం దిగివచ్చి ఉచితంగా ఆపరేషన్ చేపిస్తామని ప్రకటించింది అని, ఆరోగ్యశ్రీ రూప కల్పనా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసాల నాగరాజు, దప్పు కళాకారుల సంఘం మహంకాళి శ్రవణ్, సురారపు హుస్సేన్, పాల్వాయి రమేష్ ఇరుగు చంటి ఇరుగు నాగరాజు, శ్రీను,, సతిష్, రవి, వెంకటేష్, వెంకన్న,, యల్లయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.జయశంకర్‌కు ఘన నివాళి

విశ్వంభర, రాంనగర్ : తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాదు ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ చౌరస్తా అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. మాజీ డివిజన్ అధ్యక్షుడు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎం.ఎస్. శ్రీనివాస్, నాగేష్ ముదిరాజ్, ముఠా జైసింహా, సిరిగిరి శ్యామ్, అజయ్ ముదిరాజ్, నేత శీను, కల్వ గోపి, సుధాకర్ గుప్తా, ముదిగొండ మురళి, బిక్షపతి, రాకం సత్యనారాయణ, వెంకటేష్, రమేష్, శ్రీను, రాజు గౌడ్, జి. వెంకటేష్, సాలమ్మ, సబిత, తిరుమల, మేరీ, అనురాధ, రేణుక, నందిని తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్‌క్రై ఇంటెల్లీటాట్స్ ప్రీస్కూల్ లో బోనాల వేడుకలు

విశ్వంభర, సరూర్ నగర్ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని కొత్తపేట లోని ఫస్ట్‌క్రై ఇంటెల్లీటాట్స్ ప్రీస్కూల్ పాఠశాల ఫ్రాంచైజీ యజమాని దుర్గా అలేని అన్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ తెలుగు దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ ఆచారాలు, సంప్రదాయాల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా దుర్గా అలేని మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో బి ఉపాధ్యాయులు నేహా, రమ్య. ఎ., రమ్య. వి., కల్పన, సుమలత , సహాయ సిబ్బంది మల్లమ్మ, సావిత్రి, యాదమ్మ పాల్గొన్నారు.



ప్రముఖులు వేసిరెడ్డి రామలింగారెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి వి 3 ఛానల్ , విశ్వంభరా దినపత్రిక చైర్మన్ కాచం సత్యనారాయణ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రామలింగారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. (విశ్వంభర, హైదరాబాద్)

ముగ్గురు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ల అరెస్ట్

రెండు బంగారు మంగళసూత్రాలు, బైక్ స్వాధీనం

విశ్వంభర,నాగోల్ : చైన్ స్నాచింగ్, వాహన చోరీ కేసుల్లో పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నేరస్థులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు బంగారు మంగళసూత్రాలు, ఒక బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్, నేరాలకు ఉపయోగించిన ఓపో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రంలోని సమస్తిపూర్ జిల్లాకు చెందిన అంషు కుమార్ (26), సరోజ్ కుమార్ (23), విక్రమ్ కుమార్ (23) కూలీ పనుల కోసం ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి యాకుత్‌పురాలో నివాసముంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్‌లు, వాహన చోరీలకు కుట్ర పన్నారు. ఈ క్రమంలో ఆగస్టు 3న మేడ్చల్‌లోని వెల్లమ్మతోట కాలనీ వద్ద బజాజ్ పల్సర్ బైక్‌ను చోరీ చేసి, అదే వాహనంతో ఆగస్టు 4న నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం, ఆర్.కే.నగర్‌లో ఓ మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కెళ్లారు. అనంతరం ఆగస్టు 6న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలో మరో మహిళ మెడలోని ఐదు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించారు. ఆగస్టు 7న ఆనంద్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న నాగోల్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పై నేరాలకు పాల్పడినట్లు ఒప్పుకోవడంతో కేసులను ఛేదించారు. నిందితుల వద్ద నుంచి రెండు బంగారు మంగళసూత్రాలు (మొత్తం 5 తులాలు), బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్, ఓపో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన సీసీఎస్ ఎల్.బి.నగర్ ఇన్‌స్పెక్టర్ గోవింద్, సరూర్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, వారి సిబ్బందితో పాటు నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ, సిబ్బంది సుభాష్, సాయి, లింగస్వామి, జగన్ లను ఎల్.బి.నగర్ డీసీపీ డా. అనురాధ, ఐపీఎస్ అభినందించారు.

సహచరి కార్యక్రమంపై
స్వయం సహాయక సంఘాలకు అవగాహన

విశ్వంభర, సరూర్‌నగర్ : సైబరాబాద్ పోలీస్ కమీషనర్ మార్గదర్శకత్వంలో సహచరి కార్యక్రమం లో భాగంగా సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ నందు స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం పోలీస్ స్టేషన్ పనితీరు గురించి అవగాహన కల్పించడం, నేరాల నివారణ పద్ధతులు, కొత్తగా అమల్లోకి వచ్చిన నూతన క్రిమినల్ చట్టాల గురించి వివరించడం. మహిళా భద్రత సైబర్ భద్రత, పౌరుల హక్కులు బాధ్యతలు,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, ఏదైనా నేరం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సురక్షితమైన సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టి ఎడిషనల్ డిసిపి షకీర్ హుస్సేన్, షి టీమ్ సిబ్బంది, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీలో ఘనంగా బోనాల పండుగ

విశ్వంభర,చండూరు : చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యా సంస్థలలో శుక్రవారం నాడు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మహాకాళి,పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు బోనం పెట్టి,పూజలు నిర్వహించి ఘనంగా బోనాల పండుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అత్యంత పవిత్రమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో తెలంగాణ అంతర బోనాల పండుగ ఘనంగా జరుపుకుంటారని, ఇది మన రాష్ట్ర అధికారిక పండుగని అన్నారు. విద్యార్థులకు బోనం విశిష్టతను తెలియజేస్తూ, బోనం అంటే భోజనం అని, అమ్మవారికి నైవేద్యంగా వండిన అన్నం, పాలు, బెల్లం కుండలో సమర్పిస్తారని, మహిళలు కొత్త కుండలకు పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి, తలపై పెట్టుకుని వస్తారని తెలిపారు. శివ సతుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో ఊరంతా పండుగ వాతావరణం ఉంటుందని, అంటువ్యాధుల నుండి కాపాడమని అమ్మవారికి నీ వేడుకొని కృతజ్ఞతగా ఈ జాతర జరుపుకోవడం మన ప్రాచీన ఆచారం అని తెలిపారు. ఈ పండుగ మన ఐక్యతను, సంస్కృతిని భావితరాలకు అందిస్తుందని అన్నారు, 9 మంది విద్యార్థులు 9 దేవత రూపాల్లో దర్శనం ఇవ్వడం, మరి కొంత మంది విద్యార్థులు పోతురాజుల వేషధారణలో వారిని నృత్యాలు, విన్యాసాలతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఎంతగానో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థ డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జాని,చిలుకూరి రామేశ్వరి, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్ జి.హెచ్.ఎమ్.సి మైదానంలో

'అత్లాన్-2026' క్రీడా సంబరాలు ఘనంగా ప్రారంభం

విశ్వంభర, హైదరాబాద్ : మేడ్చల్ మాకాజ్గిరిజిల్లామేగా మరియు ఒమేగా కళాశాలల ఆధ్వర్యంలో ఉప్పల్ జి.హెచ్.ఎమ్.సి మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రతిష్టాత్మక వార్షిక క్రీడా సంబురాలు "అత్లాన్ 2026" వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ వైస్ చైర్మన్ కాసిరెడ్డి మాలతీ రెడ్డి హాజరై, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఇంటర్ జోనల్ ఇంచార్జ్ లింగం గౌడ్ , కళాశాలల ప్రిన్సిపాల్స్ సౌజన్య గౌడ్, శశికళ , శ్రీకాంత్ రెడ్డి, కళ్యాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ డా. కాసిరెడ్డి మాలతీ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జి.హెచ్.ఎమ్.సి మైదానం వేదికగా విద్యార్థులందరినీ ఒకే చోటికి చేర్చి ఈ క్రీడా పండుగను నిర్వహించడం సంతోషంగా ఉందని, విద్యార్థులలో దాగి ఉన్న విభిన్న క్రీడా నైపుణ్యాలను, ప్రతిభను వెలికి తీయడమే ఈ 'అత్లాన్ 2026' ముఖ్య ఉద్దేశ్యం అని, చదువుతో పాటు విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎదిగేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని నిరంతరం ఆటలాడటం వల్ల పిల్లల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, మెదడు పనితీరు (జ్ఞాపకశక్తి) మెరుగుపడుతుందని ఈ క్రీడా వేదిక కేవలం పోటీల కోసమే కాకుండా, విద్యార్థుల మధ్య సరికొత్త స్నేహబంధాలు, ఐక్యత మరియు సత్సంబంధాలు పెంపొందించడానికి ఒక మంచి అవకాశంగా నిలుస్తుందన్నారు. తమ పిల్లల ప్రతిభను ప్రత్యక్షంగా చూసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే

విశ్వంభర, ఎల్బీనగర్ : చింతలకుంట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో గత తొమ్మిది నెలలుగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో దాదాపు పది కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.గతంలో జంఫీర్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు నుంచి మజీదు వరకు రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ,మజీదు నుంచి ఎఫ్‌సీఐ కాలనీ జీమాట్ మీదుగా పద్మావతి కాలనీ వరకు రోడ్డు నిర్మాణం నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంబంధిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి,సంబంధిత అధికారులు ,ఇంజనీర్ దామోదర్,విఘ్నేశ్వరి , కాంట్రాక్టర్‌తో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,శ్రీధర్ గౌడ్, ముకుంద్ రాజు,దుసరి మధు,జయపాల్ రెడ్డి,అరుణ్ ,సంతోష్,ఇతర కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
ప్రజా "విశ్వంభర"
తెలుగు దిన పత్రిక
ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108